


# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

బుధవారం, 04 అక్టోబర్ 2023





# వైసీపీ అరాచకాలు.. ప్రభుత్వ విధానాలతో ప్రజల అవస్థలు..



* మచిలీపట్నం జనసేన– జనవాణికి క్యూ కట్టిన సమస్యలు
* అర్జీలతో వచ్చిన కాంట్రాక్టు ఉద్యోగులు.. నిరుద్యోగులు.. వివిధ వర్గాల ప్రజలు
* జనవాణి చెంతకు 200కు పైగా అర్జీలు

శతఘ్ని న్యూస్: వైసీపీ ప్రభుత్వం మా ఉద్యోగాలు తీసేసేందుకు చూస్తోంది.. వైసీపీ నాయకులు మా స్థలం కబ్జా చేశారు. మాకు పెన్షన్లు రావడం లేదు.. మా ఉద్యోగాలు పర్మినెంట్ చేస్తామని చెప్పి మోసం చేశారు.. చివరి మజిలీకి మాకు ఖబరస్థాన్ కూడా లేదు.. వైసీపీ ప్రభుత్వ దాష్టీకాలు.. దౌర్జన్యాలతోపాటు ప్రభుత్వ విధానాలతో ఇబ్బందులుపడుతున్న వివిధ వర్గాల ప్రజలు మచిలీపట్నం వేదికగా నిర్వహించిన జనవాణి–జనసేన భరోసా కార్యక్రమంలో జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారి వద్దకు అర్జీలతో క్యూ కట్టారు. వైసీపీ ప్రభుత్వ విధానాలతో పడుతున్న అవస్థలపై పలు వర్గాల ప్రజలు జనసేనాని ఎదుట తమ గోడు వెళ్లబోసుకున్నారు. సుమారు 200 అర్జీలు జనవాణి కార్యక్రమానికి వచ్చాయి.

* ప్రభుత్వం పొమ్మనకుండా పొగపెడుతోంది – ఏపీ మీటర్ రీడర్స్ సంఘం

వైసీపీ ప్రభుత్వం వచ్చిన రెండేళ్లకే మమ్మల్ని తొలగిస్తామని చెప్పింది. స్మార్ట్ మీటర్స్ తీసుకువచ్చి మమ్మల్ని తీసేయాలని చూస్తున్నారు. నెల రోజుల పని వారం రోజుల్లో చేయాలని ఒత్తిడి చేస్తూ పొమ్మనకుండా పొగపెడుతున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా కోటీ 95 లక్షల ఇళ్లలో మేము రీడింగులు తీస్తున్నాము. దాదాపు 4 వేల మంది ఉన్నాము. పాదయాత్రలో మధ్యవర్తులని తొలగిస్తామని, మీ సేవలు ఏదో విధంగా వినియోగించుకుంటామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. కాంట్రాక్టు ఉద్యోగులుగా అయినా కొనసాగిస్తామని చెప్పారు. మాకు మీ మద్దతు కావాలని ఆంధ్రప్రదేశ్ మీటర్ రీడర్స్ సంఘం సభ్యులు కోరారు.

* చారిత్రక కళాశాలను కాపాడండి: శ్రీ సుబ్రహ్మణ్యం, ఏబీవీపీ నాయకులు

మచిలీపట్నం ఆంధ్రా జాతీయ కళాశాల భూములను ఎండోమెంట్ శాఖకు అప్పగించి ఆ భూముల్లో నిర్మాణాలు చేస్తున్నారు. ఎంతో మందిని స్వాతంత్ర్య ఉద్యమం వైపు నడిపించిన ఈ కళాశాల కనుమరుగయ్యే పరిస్థితి తలెత్తింది. హిందూ కాలేజీకి చెందిన 15 ఎకరాల భూమిని కూడా రియల్టర్లకు అమ్మేశారు. ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా మేము చేస్తున్న పోరాటానికి మీ మద్దతు కావాలి.

* నా కొడుకు, కోడలు ఆత్మహత్య చేసుకున్నారు: శ్రీ లోకనాథం, చేనేత కార్మికుడు

చేనేత కార్మికుల జీవనం చాలా కష్టంగా మారింది. మాది పెడన. అప్పుల బాధతో నా కొడుకు, కోడలు ఆత్మహత్య చేసుకున్నారు. మగ్గం వర్కులకు ఆదరణ లేక అవస్థలు పడుతున్నాము. చేనేత కార్మికులు ఉపాధి కోసం దినసరి కూలీలుగా మారుతున్నారు. జగన్ ఏడాదికి రూ. 24 వేలు ఇచ్చి, 75 వేలు లాక్కుంటున్నాడు. చేనేత కార్మికులను ఆదుకుని, భరోసా కల్పించండి.

* పారా మెడికల్ ట్రైనింగ్ నిలిపేశారు: గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం

రాష్ట్ర వ్యాప్తంగా 75 వేల మంది గ్రామీణ వైద్యులం ఉన్నాము. 2009లో ఇచ్చిన 429 జీవో ప్రకారం మాకు పారా మెడికల్ స్టాఫ్ ట్రైనింగ్ ఇచ్చేవారు. ఇప్పుడు అర్ధంతరంగా నిలిపివేశారు. శిక్షణ పూర్తి చేసుకున్న వారికి సర్టిఫికెట్లు ఇవ్వలేదు. మా శిక్షణ పూర్తి చేసే ఏర్పాటు చేయాలి. మా సేవలు వినియోగించుకునే ఏర్పాటు చేయాలి.

* బధిరులకు ఉపాధి లేదు

రాష్ట్రవ్యాప్తంగా 50 వేల మంది బధిరులు ఉన్నాము. ఉపాధి అవకాశాలు లేవు. ప్రభుత్వ సెక్టార్ లో వీరికి కేటాయించిన పోస్టులు ఎప్పటి నుంచో ఖాళీగా ఉండిపోయాయి. వీరికి అందరితోపాటే 3 వేలు పెన్షన్ వస్తోంది. అది సరిపోవడం లేదు. దివ్యాంగుల కార్పొరేషన్ లో సైన్ లాంగ్వేజ్ తెలిసిన ఉద్యోగిని నియమించాలి. అలాంటి ఉద్యోగి లేకపోవడంతో మా బాధలు ఎవరికీ చెప్పుకోలేకపోతున్నాం. ఇంట్లో ఇద్దరు ఉంటే ఒకరికి పెన్షన్ తీసేశారు.

– శ్రీ సింగ్, (బధిరుడైన శ్రీ సింగ్ సైగల ద్వారా చెప్పగా దాన్ని శ్రీ శ్రీధర్ అనే వ్యక్తి శ్రీ పవన్ కళ్యాణ్ గారికి వివరించారు)

నా కొడుకు పడమట తిరుమలరావు. జడ్జిగా పని చేసి కోవిడ్ సమయంలో చనిపోయారు. ఆయన చనిపోక ముందే 2018లో అతని భార్య విడాకులు తీసుకుంది. ఇప్పుడు మంత్రి జోగి రమేష్ అనుచరులు అర్జునరావు, సాంబ నాకున్న భూమి నుంచి ఎకరం 30 సెంట్లు ఆక్రమించుకున్నారు. నా భూమి నాకు ఇప్పించండి.

– – శ్రీమతి పడమట వెంకట సుబ్బమ్మ, మచిలీపట్నం

* అప్పుడు అర్హులం... ఇప్పుడు అనర్హులమా?: ఎస్.ఐ. అభ్యర్థులు

రాష్ట్రంలో ఏటా 6500 ఎస్సై, కానిస్టేబుల్ పోస్టులు ఇస్తామని ఈ ప్రభుత్వం మోసం చేసింది. గత ఏడాది నవంబర్ లో ఎస్సై పోస్టులకు నోటిఫికేషన్ అయితే ఇచ్చారు. కొద్ది రోజుల కిందటే ఫిజికల్ టెస్ట్ జరిగిరింది. మెయిన్స్ రాత పరీక్షకు తగిన సమయం ఇవ్వడం లేదు. అలాగే ఎత్తు కొలిచేందుకు ఏర్పాటు చేసిన సెన్సార్లలో లోపాల వల్ల రెండు వేల మంది డిస్ క్వాలిఫై అయ్యారు. గతంలో ఎస్.ఐ. పోస్టులకు వెళ్లినప్పుడు మా ఎత్తు సరిపోయింది. ఇప్పుడు ఎలా అనర్హులమో అర్థం కావడం లేదు. పాదయాత్రలో నల్లగా ఉన్న జగన్ రెడ్డి.. అధికారం వచ్చిన ఆనందంలో తెల్లగా మారారు. రంగు మారొచ్చుగాని ఎత్తు ఎలా తగ్గిపోతామో అర్థం కాలేదు.

* వైసీపీ వాళ్ళ ఆసుపత్రికి అడ్డు అని మా ఇళ్ళు కొట్టించేశారు: నంద్యాల బాధితులు

నంద్యాల నుంచి వచ్చాము సర్. రహదారి వెడల్పు చేస్తున్నామనే పేరుతో మా ఇళ్లు కొట్టేస్తున్నారు. మా తాతముత్తాతల నుంచి సుమారు వెయ్యి కుటుంబాలు అక్కడే నివాసం ఉంటున్నాము. అసలు విషయం ఏమిటంటే వైసీపీ నాయకులు తాము కడుతున్న ఆసుపత్రికి అడ్డుగా ఉందని మా ఇళ్లు కొట్టించేస్తున్నారు. ఎన్నికలు వచ్చిన ప్రతిసారి దొంగపట్టాలు ఇచ్చి మోసం చేస్తున్నారు. ఇప్పటికి అలా నాలుగు సార్లు ఇచ్చారు. జగన్ రెడ్డి ప్రభుత్వం కూడా పట్టాలు ఇచ్చింది. స్థలాలు చూపడం లేదు.

* స్మారక భవనాన్ని ప్రభుత్వమే అడ్డుకొంటోంది

మచిలీపట్నం జిల్లా కోర్టు సెంటర్లో ఆంధ్రా బ్యాంక్ వ్యవస్థాపకులు, స్వతంత్ర సమరయోధులు శ్రీ భోగరాజు పట్టాభిసీతారామయ్య పేరిట ఏర్పాటు చేయదలచిన స్మారక భవనం నిర్మాణాన్ని ప్రభుత్వం అడ్డుకుంటోంది. మున్సిపల్ కార్పోరేషన్లో ఉన్న బలంతో అనుమతులు ఇవ్వడం లేదు. ఆ పక్కనే స్థలాన్ని కబ్జా చేసేసి మరీ వైసీపీ కార్యాలయం చకచకా కట్టేస్తున్నారు. యూనియన్ బ్యాంకు నిధులు ఇస్తామన్నా కార్పోరేషన్ అనుమతులు మంజూరు కావడం లేదు.





SRI TV

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

బుధవారం, 04 అక్టోబర్ 2023




# వైసీపీకి కాదు.. ప్రజలకు విధేయులుగా పని చేయండి



* రాజ్యాంగం కల్పించిన విధివిధానాల ప్రకారం అధికారులు పని చేయాలి
* సహజ వనరుల రక్షణ బాధ్యత వారిదే
* ప్రకృతి సంపద దోపిడీ చేసిన వారిపై కఠిన చట్టాలు అమలు చేస్తాం
* అధికారమే పరమావధిగా వైసీపీ నాయకుడు హామీలు ఇచ్చాడు
* వస్తున్న సమస్యలు చూస్తే ప్రజలు ఎలా నమ్మారా అని ఆశ్చర్యం వేస్తోంది
* మచిలీపట్నం జనవాణి– జనసేన భరోసా కార్యక్రమంలో ప్రజల సమస్యలు అవగతం చేసుకున్న శ్రీ పవన్ కళ్యాణ్

శతఘ్ని న్యూస్: 'సహజ వనరులను వైసీపీ నాయకులు ఇష్టానుసారం దోచేస్తున్నారు. వారు చెప్పినట్లు ఐఏఎస్, రెవెన్యూ అధికారులు ఆడుతున్నారు. ప్రజల కోసం, చట్టాల పరిరక్షణ కోసం పని చేయాల్సిన అధికారులు... వైసీపీ నాయకుల కనుసన్నల్లో పని చేయడం సరికాదు. ప్రతి అధికారి విధులకు సంబంధించి రాజ్యాంగంలో చెప్పిన విధంగా విధివిధానాలు ఉన్నాయి. వాటిని అనుసరించి పని చేయాలి తప్పితే ఏ పార్టీకో, నాయకుడో చెప్పినట్లు పని చేయడం సరికాద'ని జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు పేర్కొన్నారు. మంగళవారం మచిలీపట్నంలో జనవాణి– జనసేన భరోసా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి సమస్యపై పూర్తి స్థాయిలో ఆరా తీస్తూ బాధితుల ఆవేదనను మనసుతో విని స్పందించారు. వచ్చిన ప్రతి సమస్యను పరిశీలించి రాబోయే జనసేన, తెలుగుదేశం సంకీర్ణ ప్రభుత్వంలో దానిని పరిష్కరించే విధానాన్ని వివరించారు. 'వైసీపీ నాయకుడు మాదిరి నోటికి వచ్చిన హామీ ఇవ్వడం కాకుండా ప్రతి సమస్యపైన సమగ్ర అధ్యయనం చేసి సమస్య శాశ్వత పరిష్కారానికి కృషి చేస్తామ'ని భరోసా ఇచ్చారు. శ్రీ పవన్ కళ్యాణ్ గారితో పాటు పార్టీ పీఏసీ ఛైర్మన్ శ్రీ నాదెండ్ల మనోహర్ గారు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీ పవన్ కళ్యాణ్ గారు తన దృష్టికి వచ్చిన ప్రధాన సమస్యలపై ఈ విధంగా స్పందించారు...

* విశాఖ ఎర్రమట్టి దిబ్బలు మాదిరి మచిలీపట్నం తీర ప్రాంతాల్లో ఇసుక దిబ్బలు సహజ సిద్ధంగా ఏర్పడ్డాయి. ఈ ఇసుక దిబ్బలను స్థానిక వైసీపీ నాయకులు అడ్డగోలుగా దోచేస్తున్నారు. తుపాన్లు, సముద్ర అటుపోట్లకు రక్షణ వలయంగా నిలుస్తున్న ఇసుక దిబ్బలను ఇష్టానుసారం దోచేయడం వల్ల ఉప్పు నీరు పొలాల్లోకి ప్రవేశించి పంటలు తీవ్రంగా నష్టపోతున్నాయని తీర ప్రాంత రైతాంగం వాపోయింది. ప్రజాప్రతినిధులు, అధికారులకు ఎన్నిసార్లు ఈ సమస్య విన్నవించినా ఫలితం లేకుండా పోయిందని ఆవేదన చెందుతున్నారు. సహజవనరులు దోచుకోకుండా బలమైన చట్టాలు తీసుకురావాలి. అలాగే అధికారులు బాధ్యతగా వ్యవహరించి సహజవనరుల దోపిడీని అరికట్టాలి.

* రాష్ట్రంలోని 1.95 కోట్ల ఇళ్లకు విద్యుత్ మీటర్లు చెక్ చేసి బిల్లులు ఇచ్చే బిల్ రీడర్స్ కడుపు కొట్టాలని ప్రభుత్వం చూస్తోంది. 4 వేల కుటుంబాలకు సంబంధించిన సమస్య ఇది. రీడర్స్ కు ప్రత్యామ్నాయం చూపకుండా వారి పని దినాలు తగ్గించి, వారి కుటుంబాలను రోడ్డున పడేలా చేస్తున్నారు. ముఖ్యమంత్రి చెప్పే క్లాస్ వార్ ఉద్దేశం నాకు తెలియదు కానీ... క్లాస్ వార్ చేస్తూ పేద, మధ్య తరగతి బతుకులను వైసీపీ ప్రభుత్వం ఛిద్రం చేస్తోంది. పేదల పక్షాన నిలబడకుండా, రూ.7 వేల కోట్లు ఎవరికో మీటర్ల కాంట్రాక్టు ఇచ్చేసి వీరిని రోడ్డున పడేసే పరిస్థితి వచ్చింది. ప్రత్యామ్నాయ ఉపాధి అవకాశాలు కల్పించాలనే డిమాండును జనసేన పరిగణలోకి తీసుకుంటుంది. జనసేన ప్రభుత్వం రాగానే టీడీపీతో ఈ అంశంపై చర్చించి మీకు న్యాయం జరిగేలా పోరాడుతాను.

* సర్వశిక్ష అభియన్ లో పదేళ్లుగా పీఈటీలుగా కాంట్రాక్టు పద్ధతిలో పనిచేస్తున్న అందరినీ రెగ్యులరైజ్ చేస్తామని పాదయాత్రలో జగన్ ఇచ్చిన హామీ గాలిలో కలిసిపోయింది. ఆ హామీ అమలు కాకపోగా 3 నెలలు నుంచి వారికి జీతాలు ఆపేయడం దుర్మార్గం. ధర్నాలు చేస్తే ఉద్యోగాలు ఊడుతాయని బెదిరించడం ప్రజాస్వామ్య హక్కులను కాలరాయడమే. కేంద్రం అందించే పథకాలు రాష్ట్రం దగ్గరకు వచ్చే సరికి నిర్వీర్యం అవుతున్నాయి. జగన్ పాదయాత్ర సమయంలో నోటికి ఏది వస్తే ఆ హామీ ఇచ్చాడు. జనవాణి కార్యక్రమంలో వస్తున్న అర్జీదారులు 'మాకు ఆ రోజుల్లో జగన్ ఈ హామీ ఇచ్చాడు సర్..' అని చెబుతుంటే ఇలాంటి వ్యక్తిని జనం ఎలా నమ్మారా అని ఆశ్చర్యం వేస్తోంది. ప్రభుత్వాన్ని చూస్తే భయాందోళనలు ఎందుకు..? నాకు న్యాయం జరగనపుడు గళం విప్పే హక్కు ఉంది. భవిష్యత్తులో ప్రజలకు సమస్యలు వస్తే నిర్భయంగా వచ్చే పరిస్థితులు ఉంటాయి. 6 నెలలు ఈ ప్రభుత్వానికి సమయం ఉంది. కచ్చితంగా ప్రతి సమస్యను గుర్తు పెట్టుకొని, వాటిని పరిష్కరించే దిశగా ఆలోచన చేస్తాం.

★ పంచాయతీల నిధులు దొంగిలించారు

* పంచాయతీలకు సంబంధించిన ఆర్థిక సంఘం నిధులను ప్రభుత్వం దొంగిలించింది. పంచాయతీల్లో చిన్న చిన్న పనులు చేయడానికి వీలు లేకుండా పోతోంది. విడతల వారీగా పంచాయతీలకు సంబంధించిన రూ.8,660 కోట్ల నిధులను ప్రభుత్వం దొంగలించింది. ఇది దారుణం. కనీసం పంచాయతీలకు తెలియకుండా వారి నిధులను వాడుకునే హక్కు ప్రభుత్వానికి ఎక్కడిది..? ఈ దోపిడీ మీద గతంలో జనసేన పార్టీ బయట పెట్టిన విషయాన్నే కాగ్ కూడా ఇటీవల తన నివేదికలో ప్రస్తావించింది. గ్రామ స్వరాజ్యం వైసీపీ పాలనలో పూర్తిగా అదృశ్యం అయ్యే పరిస్థితి వచ్చింది.

* ప్రజల మంచి నీటి సమస్యను తీర్చేందుకు రూ.7,500 కోట్లతో కేంద్ర ప్రభుత్వం జల జీవన్ మిషన్ స్కీం నిధులను రాష్ట్రానికి కేటాయించింది. అయితే దీనికి సంబంధించి రాష్ట్ర మ్యాచింగ్ గ్రాంటు కింద రాష్ట్ర ప్రభుత్వం డబ్బు చెల్లించలేదు. ఫలితంగా లక్షలాది నీటి కనెక్షన్లు ఇవ్వలేకపోయారు. కనీసం గ్రామాల్లో పది బిందెల నీళ్లు కూడా ఇవ్వలేని ప్రభుత్వం ఇది. ప్రజల గొంతు తడపలేని సర్కారు ఇది. నేను సామాన్య కుటుంబం నుంచి వచ్చిన వాడిని. నాకు తాగునీటి సమస్య మీద అవగాహన ఉంది. రాజకీయ అవినీతికి తావులేని ప్రభుత్వాన్ని తీసుకువస్తేనే ప్రజల సమస్యలు తీరుతాయి. 2024లో అలాంటి రాజకీయ అవినీతికి తావులేని ప్రభుత్వాన్ని తీసుకొస్తాం.

* చేనేత బతికుండాలి అని మహాత్మా గాంధీ గారు చెప్పారు. అలాంటి కళను బతికించుకోవాల్సిన అవసరం ఉంది. చేనేత వస్త్రాలకు బ్రాండ్ అంబాసిడర్ గా నేను ఉండటానికి కారణం చేనేత అనేది ఓ గొప్ప కళ. అందుకే వారిని చేనేత కళాకారులు అని పిలుస్తాను. చేనేత సొసైటీలను ప్రభుత్వం పట్టించుకోవాలి. వారికి పెండింగ్ లో ఉన్న నిధులను వెంటనే విడుదల చేయాలి. సొసైటీలు లాభదాయంగా ఉండి ఉంటే చేనేతల బతుకులు బాగుండేవి. ఆప్కోను బలోపేతం చేసే దిశగా ఆలోచించడం లేదు. వచ్చే సంకీర్ణ ప్రభుత్వంలో కచ్చితంగా చేనేతలకు సువర్ణ రోజులు వస్తాయని కచ్చితంగా హామీ ఇస్తున్నాను.

* రాష్ట్రవ్యాప్తంగా ముస్లింల అంతిమ సంస్కారాలకు సంబంధించి ఖబరిస్థాన్లు లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఒక పార్థివదేహం పాతి పెట్టిన స్థలంలోనే అది మట్టిలో కలవక ముందే మరో పార్థివదేహాన్ని పూడ్చిపెడుతున్నారు. కనీసం మృతదేహాలను తరలించడానికి మార్చురీ వ్యాన్ సదుపాయం కూడా లేదు. జనసేన పార్టీ అధికారంలోకి రాగానే అన్ని వసతులతో కూడిన ఖబరిస్థాన్లు ముస్లింల కోసం నిర్మిస్తాం.





# శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం

SRI TV

బుధవారం, 04 అక్టోబర్ 2023





# వారాహి విజయయాత్రలో అల్లర్లు సృష్టించేందుకు జగన్ ప్రభుత్వం ప్లాన్




* పెడన సభలో గొడవలు సృష్టించేందుకు ప్రణాళిక
* వారాహి విజయయాత్రను అడ్డుకోవడమే జగన్ లక్ష్యం
* జన సైనికులు, తెలుగు తమ్ముళ్లు.. అప్రమత్తంగా ఉండండి
* కిరాయి మూకలు రాళ్ల దాడికి దిగినా సంయమనం పాటించండి
* ఎదురు దాడి చేయకుండా చుట్టముట్టండి
* కత్తులు, మారణాయుధాలు ఉంటే అడ్డుకొని పోలీస్ స్టేషన్ కు తరలిద్దాం
* మచిలీపట్నం జనవాణి అనంతరం మాట్లాడిన జనసేన అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్

శతఘ్ని న్యూస్: 'జనసేన చేపట్టిన వారాహి విజయ యాత్రను ఎలాగైనా అడ్డుకోవాలని జగన్ ప్రభుత్వం చూస్తోంది. అల్లరి మూకలతో గొడవలు సృష్టించి భయభ్రాంతులకు గురి చేయాలని, కేసులతో ఇబ్బందులు పెట్టాలని ప్రణాళిక రచిస్తున్నట్లు సమాచారం ఉంది. నాకు వచ్చిన విశ్వసనీయ సమాచారం మేరకు.. బుధవారం జరగబోయే పెడన నియోజకవర్గ వారాహి విజయయాత్ర సభలో రౌడీమూకలు, గూండాలు, అల్లరి మూకలను దించి సభపై రాళ్ల దాడి చేయించాలని వైఎస్ జగన్ ప్రభుత్వం పకడ్బందీగా ప్లాన్ చేసినట్లు తెలుస్తోంది. సభలో ఎలాంటి అలజడులు సృష్టించినా దానికి ఈ ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి ఉంటుంద'ని జనసేన అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు హెచ్చరించారు. మచిలీపట్నంలో మంగళవారం నిర్వహించిన జనవాణి – జనసేన భరోసా కార్యక్రమంలో అర్జీలు స్వీకరించిన అనంతరం శ్రీ పవన్ కళ్యాణ్ గారు మాట్లాడుతూ "వైసీపీ నాయకుడికి, డీజీపీకి, హోం మంత్రికి, పోలీస్ అధికారులకు స్పష్టంగా చెబుతున్నా.. పెడన సభలో కనుక ఏవైనా గొడవలు పెట్టుకోవాలని చూస్తే ఏ మాత్రం సహించేది లేదు. ఏం జరిగినా వారే పూర్తిగా బాధ్యత తీసుకోవాల్సి ఉంటుంది. వచ్చే ఎన్నికల్లో జన సైనికులు, తెలుగు తమ్ముళ్ల కలయికను ఎలాగైనా చెడగొట్టేందుకు వైసీపీ దుష్ట పన్నాగాలు పన్నుతోంది. ఇరు పార్టీల మధ్య ఎలాగైనా చిచ్చు పెట్టాలని భావిస్తోంది. జనసేన, తెలుగుదేశం పార్టీల కలయికకు విఘాతం కలిగించేలా వైసీపీ ప్రయత్నాలు చేస్తోంది. రాష్ట్రంలో శాంతి భద్రతలకు విఘాతం కలిగితే రాష్ట్ర డీజీపీనే బాధ్యత వహించాలి. సభలో ఏ మాత్రం రాళ్ల దాడి జరిగినా, గూండాలు చెలరేగినా పోలీసులే వారిని నిలువరించాలి.

* పులివెందుల రౌడీయిజం సహించం

రాష్ట్రంలో పులివెందుల రౌడీయిజం చేయిస్తే సహించేది లేదు. క్రిమినల్ మైండ్ తో ఆంధ్రప్రదేశ్ లో గొడవలు సృష్టించాలని ముఖ్యమంత్రి చూస్తున్నారు. వారాహి విజయ యాత్ర సభలో ఎవరైనా అగంతకులు రాళ్ల దాడికి దిగినా జన సైనికులు, తెలుగు తమ్ముళ్లు ఎదురు దాడికి దిగవద్దు. రాళ్ల దాడి చేసే వారిని చుట్టుముట్టి పోలీసులకు అప్పగిద్దాం. అంతా కలిసి పోలీస్ స్టేషన్ కు తీసుకొని వెళ్దాం. ఎవరైనా సభలో అనుమానాస్పదంగా కనిపించినా వెంటనే వారిని పోలీసులకు అప్పగించండి. కత్తులు , మరణాయుధాలు తీసుకొచ్చే వారిని చుట్టుముట్టి బంధించండి. ఎట్టి పరిస్థితుల్లో ఎదురు దాడి చేయకండి. చుట్టుముట్టి బంధించిన వారందరినీ పోలీస్ స్టేషన్ కు తీసుకెళ్దాం. ప్రతి ఒక్కరినీ చట్టానికి అప్పగిద్దాం. గతంలో అమలాపురం వారాహి విజయయాత్ర సందర్భంగా అక్కడ విధ్వంసం సృష్టించేందుకు కూడా ఈ ప్రభుత్వం ప్రయత్నించింది. మళ్లీ ఇప్పుడు కూడా అదే పద్ధతిలో సుమారు రెండు, మూడు వేల మంది కిరాయి మూకలను తీసుకొచ్చే అవకాశం ఉందని నాకు సమాచారం ఉంది. ఏ మాత్రం ఏమరపాటు తగదు. అంతా అప్రమత్తంగా ఉండండి. జగన్ ఇలాంటి క్రిమినల్ వేషాలు వేస్తే సహించేది లేదు. అధికారం నుంచి దిగిపోతున్నామని తెలిసే, వైసీపీ నాయకుడు అల్లర్లు, గొడవలు రాష్ట్రంలో సృష్టించాలని చూస్తున్నాడు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించేందుకు ప్రయత్నం చేస్తున్నాడు. రాబోతున్న జనసేన, తెలుగుదేశం పార్టీ ప్రభుత్వంలో శాంతిభద్రతలకు అధిక ప్రాధాన్యం ఇస్తాం. బుధవారం జరిగే పెడన వారాహి విజయయాత్ర సభలో ఏం జరిగినా కచ్చితంగా ముఖ్యమంత్రి జగన్ బాధ్యత తీసుకోవాల్సిందే. రాష్ట్ర హోంమత్రి, డీజీపీ, ఇతర పోలీసు అధికారులు దీనికి బాధ్యత వహించాల్సిందే. మేం పూర్తిగా పోలీసులకు సహకరిస్తూ కార్యక్రమాలు చేసుకుంటాం. మాకు తగిన విధంగా వ్యవస్థలు సహకరిస్తాయని భావిస్తున్నాం" అన్నారు.




## నాదెండ్లను మర్యాదపూర్వకంగా కలసిన రాయపురెడ్డి




శతఘ్ని న్యూస్: మచిలీపట్నం: జనసేన టిడిపి పొత్తు నిర్ణయించిన తర్వాత తొలిసారిగా జనసేన పార్టీ పిఏసి ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ ని మాడుగుల నియోజకవర్గ జనసేన నాయకులు రాయపురెడ్డి కృష్ణ మచిలీపట్నంలో కలిసి మాడుగుల నియోజకవర్గం యొక్క సమస్యలను గురించి తెలియజేసి. మాడుగుల నియోజకవర్గంలో పార్టీ అభివృద్ధికి తీసుకోవాల్సిన నిర్ణయాలు గురించి టిడిపి క్యాడర్ తో సమన్వయం పరుచుకునే విధానం గురించి చర్చించి. మాడుగుల నియోజకవర్గంలో అన్ని విధాల కమిటీలను పూర్తి చేయవలసిందిగా మనోహర్ ని రాష్ట్ర అధికార ప్రతినిధి సుందరపు విజయ్ కుమార్ ద్వారా కోరడమైందని రాయపురెడ్డి కృష్ణ తెలియజేశారు.

## శ్రీమతి గంటా స్వరూప కుటుంబానికి ప్రగాఢ సానుభూతి



శతఘ్ని న్యూస్: జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి శ్రీమతి గంటా స్వరూప గారి భర్త శ్రీ ప్రసాద్ గారు అకాల మరణం చెందారని తెలిసి చాలా బాధ కలిగిందని జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మరణం శ్రీమతి స్వరూప గారి కుటుంబానికి తీరని లోటు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నాను. ఇటీవల అస్వస్థతకు గురైన శ్రీ ప్రసాద్ గారు కోలుకొంటారని భావించాను. విద్యుత్ శాఖలో ఇంజినీర్ గా బాధ్యతలు నిర్వర్తిస్తూ ప్రజలకు సేవలందించారు. ఇంటి పెద్ద మరణంతో విషాదంలో ఉన్న శ్రీమతి స్వరూప గారికి, కుటుంబ సభ్యులకు మనో ధైర్యాన్ని ఇవ్వాలని భగవంతుణ్ణి కోరుకొంటున్నాను. ఆ కుటుంబానికి నా తరపున, జనసేన పక్షాన ప్రగాఢ సానుభూతి తెలియచేస్తున్నానని జనసేనాని అన్నారు.



శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం
SRI TV
బుధవారం, 04 అక్టోబర్ 2023
తెలంగాణ
ఎన్నికల ప్రత్యేకం

## ఎన్నికల పోటీకి సిద్ధం అని ప్రకటించినందుకు శుభాకాంక్షలు తెలిపిన ఉప్పల్ జనసైనికులు, వీరమహిళలు



శతఘ్ని న్యూస్: తెలంగాణలో జనసేన పోటీకి సిద్ధం అని ప్రకటించిన శుభ సందర్భంలో ఉప్పల్ నియోజకవర్గ జనసేన నాయకులు, వీరమహిళలు సంతోషం వ్యక్తం చేశారు. అందరూ కలసి తెలంగాణ రాష్ట్ర పార్టీ కార్యాలయంలో రాష్ట్ర ఇంచార్జి శంకర్ గౌడ్, ఉపాధ్యక్షులు మహేందర్ రెడ్డి, ముఖ్య నాయకులు రామ్ తాళ్లూరిను మర్యాద పూర్వకంగా కలసి కృతజ్ఞతలు తెలియజేశారు.





## ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించాలి – తగరపు శ్రీనివాస్

శతఘ్ని న్యూస్: తెలంగాణ, హుస్నాబాద్: గత ఏడు రోజులుగా రాష్ట్ర వ్యాప్తంగా ఆశా వర్కర్లు చేస్తున్న సమ్మెకు హుస్నాబాద్ నియోజకవర్గ జనసేన పార్టీ మద్దతు తెలపడం జరిగింది. ఈ సందర్భంగా నియోజకవర్గ ఇంచార్జ్ తగరపు శ్రీనివాస్ మాట్లాడుతూ ఆశా వర్కర్లు చేస్తున్న సమ్మెకు జనసేన పార్టీ మద్దతు ఉంటుందని, తమ డిమాండ్లను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించేంత వరకు జనసేన పోరాటం చేస్తుందని అన్నారు. అనంతరం హుస్నాబాద్ పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి నుంచి ఆశా వర్కర్లతో కలిసి ర్యాలీగా వెళ్లి అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి వినతిపత్రాన్ని అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇంచార్జ్ తగరపు శ్రీనివాస్ మరియు మండల అధ్యక్షుడు మల్లెల సంతోష్ ఉపాధ్యక్షుడు కొలుగూరి అనిల్ ప్రధాన కార్యదర్శి గాలిపెల్లి వినోద్ సోషల్ మీడియా సెక్రెటరీ రెడ్డి గోపినాథ్ మోరె శ్రీకాంత్ నేవూరి పవన్ తదితరులు పాల్గొన్నారు.



## నిర్బంధాలతో ప్రశ్నించే గొంతుకలను ఆపగలరా చిన్న దొరా!!

**కల్వకుంట్ల తారక రామారావు జగిత్యాల జిల్లా పర్యటన సందర్భంగా ముందస్తు అరెస్టులు**

శతఘ్ని న్యూస్: తెలంగాణ, జగిత్యాల: పట్టణ మరియు రూరల్ పోలీస్ స్టేషన్లలో జనసేన జగిత్యాల ఇంఛార్జి బెక్కం జనార్ధన్ మరియు మండల నాయకులను ముందస్తు అరెస్ట్ చేసి చిన్న దొర పర్యటన సందర్భంగా అవాంఛనీయ సంఘటనలు జరగకుండా వుండడానికి ముందస్తు అరెస్ట్ అని వివరణ ఇస్తున్న తెలంగాణ భా రా స పార్టీ ఫ్రెండ్లీ పోలీస్. గడిచిన ఆరు నెలలుగా ప్రభుత్వం చేసిన అవినీతి రహిత పథకాలను ఎండగడుతూ ప్రతి నిత్యం జనం సమస్యలు తెలుసుకుంటూ సమస్య తీవ్రతను బట్టి సంబంధిత అధికారులను ప్రశ్నిస్తున్న బెక్కం జనార్ధన్ మరియు మండల నాయకులు టౌన్ నాయకులు. ఈ ప్రశ్నించే విధానం నచ్చని కల్వకుంట్ల కుటుంబం నియంత పాలన దిశగా ముందుకు వెళ్తుంది. గడిచిన వారం రోజుల్లో జనసేన పార్టీ బరిలో ఉంది అని తెలిసినప్పటి నుండి నియోజక వర్గ నాయకులకు బెదిరింపు, పోలీస్ వ్యవస్థను అక్రమ విషయాలకు వాడుకుంటున్న కల్వకుంట్ల పాలనకు చరమ గీతం పాడే రోజులు దగ్గర పడ్డాయి. జనసేన పార్టీ ముఖ్య ఉద్దేశం సామాన్యునికి అందుబాటులో విద్య వైద్యం న్యాయం అవి అందే వరకు మీ అవినీతి పాలనను ఎండగడుతూనే ఉంటుంది జనసేన.



## జనసేన పార్టీ రాష్ట్ర నాయకులు శ్రీ రామ్ తాళ్లూరి కి DSC అభ్యర్థుల వినతిపత్రం


శతఘ్ని న్యూస్: తెలంగాణ ప్రభుత్వం DSC నోటీపికేషన్ కేవలం 5వేల పోస్టులు వేసి తమకు తీవ్ర అన్యాయం చేసింది అని DSC అభ్యర్థులు తమ సమస్యల గురించి జనసేన పార్టీ రాష్ట్ర నాయకులు శ్రీ రామ్ తాళ్లూరి గారికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది.





## ఇంటింటికి జనసేన కార్యాచరణ సమావేశం



శతఘ్ని న్యూస్: తెలంగాణ, పటాన్ చెరు నియోజకవర్గం: తెలంగాణ రాష్ట్ర నాయకుల సూచనలు మేరకు పటాన్ చెరు నియోజకవర్గంలో బుధవారం నుండి మొదలవబోయే ఇంటింటికి జనసేన కార్యక్రమం గురించి నియోజకవర్గ కోఆర్డినేటర్స్ కు పటాన్ చెరు జనసేన పార్టీ ఇంచార్జ్ యడమ రాజేష్ దిశా నిర్దేశం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం కోఆర్డినేటర్ శ్రీరామ్ నందికొళ్ల, యూత్ వింగ్ కో–ఆర్డినేటర్స్ లక్ష్మణ్ నందికొళ్ల, తలారి చంద్రకాంత్, స్టూడెంట్ వింగ్ కో ఆర్డినేటర్ మన్నే వినయ్ కుమార్ పాల్గొనడం జరిగింది.



శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం
బుధవారం, 04 అక్టోబర్ 2023
తెలంగాణ ఎన్నికల ప్రత్యేకం







తెలంగాణ ఉద్యమ ఆకాంక్ష నెరవేర్చడమే జనసేన లక్ష్యం

తెలంగాణ రాష్ట్రంలో రానున్న సార్వత్రిక ఎన్నికల్లో 32 స్థానాల్లో పోటీకి సిద్ధమైన జనసేన పార్టీ

32 నియోజకవర్గాల బాధ్యుల వివరాలు :

1. కూకట్ పల్లి
2. ఎల్బీనగర్
3. నాగర్ కర్నూలు
4. వైరా
5. ఖమ్మం
6. మునుగోడు
7. కుత్బుల్లాపూర్
8. శేర్లింగంపల్లి
9. పటాన్ చెరు
10. సనత్ నగర్
11. ఉప్పల్
12. కొత్తగూడెం
13. అశ్వారావుపేట
14. పాలకుర్తి
15. నర్సంపేట
16. స్టేషన్ ఘనపూర్
17. హుస్నాబాద్
18. రామగుండం
19. జగిత్యాల
20. నకిరేకల్
21. హుజూర్ నగర్
22. మంథని
23. కోదాడ
24. సత్తుపల్లి
25. వరంగల్ వెస్ట్
26. వరంగల్ ఈస్ట్
27. మల్కాజిగిరి
28. ఖానాపూర్
29. మేడ్చల్
30. పాలేరు
31. ఇల్లందు
32. మధిర




# నా సేన కోసం నా వంతు..!

## ఒక్కసారి ఆలోచించు సైనికా..!

అధినేత బలంగా ప్రజలలోకి వెళ్ళాలంటే పార్టీ ఆర్ధికంగా బలపడాలి.
పార్టీని ఆర్ధికంగా బలోపేతం చేసేందుకు లక్ష మంది నెలకు
రూపాయలు 100/- డొనేట్ చేస్తే కోటిరూపాయలు అవుతుంది.
అధినేత చేస్తున్న మహాయజ్ఞానికి నీ సహకారం చాలా అవసరం.

జనసేన కోసం విరాళాల కార్యక్రమ విధానము మరియు ఉద్దేశ్యం:

1. ప్రస్తుతమున్న ఓటుకు నోటు సంస్కృతి నుంచి ప్రజలే స్వచ్ఛందంగా పార్టీ కోసం ముందుకొచ్చి నోటిచ్చి మరియు ఓటేసే ఒరవడికి నాందిగా...

2. ఈ కార్యక్రమంలో కలిసొచ్చే ప్రతీ జనసైనికుడు, వెచ్చించగలిగినంత మొత్తాన్ని ప్రతీ నెల పార్టీ అకౌంట్ కి

**To Donate: https://janasenaparty.org/donations**

Beneficiary Name: JanaSena Party
Beneficiary Account No:30061010011894
Beneficiary Address : Plot NO-12, Road NO-72, Prashashan Nagar , Jubilee Hills, Hyderabad, Telangana -500033.
Beneficiary Bank Name and Address: Canara Bank, Banjara Hills, Hyderabad
IFSC Code: CNRB0013006
Canara Bank SWIFT Code: SYNBINBB122

పంపించి, విరాళం రశీదు ఈ Facebook JANASENA donors group
Post your Donation Screenshot here:
https://m.facebook.com/groups/276587764898580/?ref=share
మరియు JANASENA donors WhatsApp communityలో మీ అసెంబ్లీ నియోజకవర్గ గ్రూప్‌లో కూడా షేర్ చేయండి. (WhatsApp communityలో చేరడానికి Facebook group admin కి ping చెయ్యండి)

3. ఈ విరాళాల వివరాలన్నిటిని క్రోఢీకరించి ప్రచురించడం జరుగుతుంది. దానివలన ఉపయోగమేమిటంటే,

* ₹100 లు ఇచ్చిన జనసైనికుడికి కూడా ఎంత పెద్దమొత్తంలో తను బాగస్వామో తెలుస్తుంది.
* అదేవిధంగా, నేనిచ్చే తక్కువమొత్తం పార్టీకి ఏ విధంగా ఉపయోగ పడుతుందిలే అని వదిలేయకుండా, మద్దతు కొనసాగించే విధంగా ప్రోత్సహించడం.
* జనసైనికులందరు కలిసికట్టుగా కృతనిశ్చయంతో పనిచేస్తే దాని ప్రభావమెంతనేది తెలియజేయడము.

ప్రపంచ దేశాల NRI కలయిక JSP GLOBAL TEAM

SRI TV శతఘ్ని న్యూస్ జనగళమే మా గళం

# SRI TV శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

బుధవారం, 04 అక్టోబర్ 2023

